క్లుప్తంగా

ఆకట్టుకున్న కుస్తీ పోటీలు



మక్తలక్ష్మాపూర్‌లో కుస్తీ పోటీలు

పెద్దశంకరంపేట(మెదక్): మానిక్‌ప్రభు ఉత్సవాలలో భాగంగా మక్తలక్ష్మాపూర్‌లో మంగళవారం నిర్వహించిన కుస్తీ పోటీలు అందరినీ ఆకట్టుకున్నాయి. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన మల్లయోధులు కుస్తీ పోటీలలో పాల్గొన్నారు. విజేతలకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు.

బోధనపై మరింత అవగాహన



మాట్లాడుతున్న ఎంఈఓ వెంకటేశం

పెద్దశంకరంపేట(మెదక్): విద్యాబోధనపై మరింత అవగాహన పెంపొందించుకొనేందుకే ప్రభుత్వం ఉపాధ్యాయులకు కల్పిస్తుందని ఎంఈఓ వెంకటేశం అన్నారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు ఐదు రోజుల పాటు నిర్వహించనున్న శిక్షణ శిబిరాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మౌలిక వసతులు, గణిత సామర్థ్యాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్పీలు గోపి, రాధాకిషన్, సుజిత్, కిషోర్, సిబ్బంది సంపత్‌రెడ్డి, సంగమేశ్వర్ పాల్గొన్నారు.

మండల సమైఖ్య అధ్యక్షురాలిగా సంపూర్ణ



అధ్యక్షురాలు సంపూర్ణ, కార్యదర్శి, కోశాధికారి రోజ, నర్మద

తూప్రాన్: మండల సమైఖ్య అధ్యక్షురాలిగా వెంకటాయిపల్లి గ్రామానికి చెందిన మన్నే సంపూర్ణ ఎంపికైనట్లు ఐకేపీ ఏపీఎం రుక్మిణి గురువారం తెలిపారు. మంగళవారం మండల సమైఖ్య కార్యాలయంలో మండలంలో 15 గ్రామ సంఘాల్లో ఓటింగ్ నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఎన్నికల అధికారిగా డీపీఎంబీ కెనడీ వ్యవహరించారు. మండల సమైక్య అధ్యక్షురాలిగా మన్నే సంపూర్ణ (వెంకటాయపల్లి), కార్యదర్శిగా అంబటి రోజా (ఇస్లాంపూర్), కోశాధికారిగా చెర్రి నర్మదా (యావాపూర్) ఎన్నికైనట్లు తెలిపారు.

కార్యకర్త కుటుంబానికి బాసట



ఫిక్సడ్ డిపాజిట్ పత్రం అందజేస్తున్న తిరుపతి రెడ్డి

నిజాంపేట(మెదక్): నిజాంపేట మండల కేంద్రంలో మంగళవారం మెదక్ బీఆర్ఎస్ జిల్లా ఇన్‌చార్జి కంఠారెడ్డి తిరుపతి రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఆ పార్టీ కార్యకర్త మహ్మద్ ముస్తాఫా(34) కుటుంబానికి బాసటగా నిలిచారు. అతని కూతురు పేరు మీద రూ.25 వేల పిక్సడ్ డిపాజిట్ చేయించి ఆర్థికంగా ఆదుకున్నారు. ఈ కార్యక్రమంలో కొండల్ రెడ్డి, ఎం.రాజు, రవి, బాపురెడ్డి, నగేష్, తిర్మల్‌గౌడ్, నాగరాజు పాల్గొన్నారు.

క్వార్టర్ ఫైనల్‌కు బాలుర జట్టు

తూప్రాన్: పట్టణంలోని బాలుర గురుకుల పాఠశాల క్రీడా మైదానంలో జరుగుతున్న 11వ తెలంగాణ రాష్ట్ర స్థాయి బాలుర సాఫ్ట్ బాల్ చాంపియన్ షిప్ పోటీలలో రెండో రోజు క్రీడా పోటీలు కొనసాగాయి. లీగ్ దశలో మెదక్, నిజామాబాద్, వరంగల్, హనుమకొండ, మంచిర్యాల, నిర్మల్, కొత్తగూడెం, మహబూబ్‌నగర్ జట్లు క్వార్టర్ ఫైనల్‌కు అర్హత సాధించాయని జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు నారాయణ గుప్తా తెలిపారు.

నూతన ఎంఈవోకు సన్మానం



ఎంఈవోను సన్మానిస్తున్న పీఆర్‌టీయూ నేతలు

హవేళిఘణాపూర్(మెదక్): మండల విద్యాధికారి శంకర్‌ను పీఆర్‌టీయూ అధ్యక్షులు చంద్రశేఖర్, సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో బాధ్యులు శ్రీనివాస్, గోపీచంద్, అజయ్, కృష్ణ, గంగారాం,, శ్రీనివాసరావు, కుమార్, ప్రభాస్, హరికృష్ణ, కవిత, ఫరానాబేగం తదితరులు ఉన్నారు.

నిప్పు పెడితే ముప్పే

- కొయ్యకాళ్లకు నిప్పు... భూసారానికి ముప్పు
- గడ్డిని కలియదున్నితే అధిక ప్రయోజనాలు
- రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు



చిట్కుల్‌లో కొయ్యకాళ్లను కాలుస్తున్న దృశ్యం

చిలప్‌చెడ్(నర్సాపూర్): వర్షాకాలం సీజన్ సాగుకు రైతులు సన్నద్ధమవుతున్నారు. అందులో భాగంగా వరికోయగా, మిగిలిన కొయ్యకాళ్లు లేకుండా చేసేందుకు నిప్పు పెడుతున్నారు. వరికొయ్యలు కాల్చడంతో వాతావరణానికి ఎన్నో అనర్థాలు జరగడంతో పాటు, రైతు తనను తాను నష్టపరుచుకుంటున్నాడు. వరికొయ్యలు కాల్చకుండా, నేలలోనే కలియదున్నడంతో సేంద్రియకర్బన శాతం పెరిగి, రసాయన ఎరువుల వినియోగం తగ్గుతుంది. తద్వారా నేల మరింత సారవంతమై దిగుబడి పెరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

కొయ్యలు కాల్చడం వల్ల జరిగే నష్టాలు

- తరుచూ వరికొయ్యలు కాల్చడం వల్ల అధిక వేడితో భూమి సారాన్ని కోల్పోతుంది. కొన్నేళ్ల గడిచాక రైతుకు వ్యవసాయం భారం అవుతుంది.
- నేలలో ఉన్న నత్రజని, పాస్పరస్ వంటి పోషక పదార్థాల శాతం తగ్గుతుంది.
- వాతావరణం కాలుష్యం మార్పులు వస్తాయి.
- భూమిలో ఉండే పీచు పదార్థాల అవశేషాలు పూర్తిగా కాలిపోవడంతో పాటు, పంటకు అవసరమైన ఖనిజ లవణాలు దెబ్బతింటాయి.
- నేలకు మేలు చేసే సూక్ష్మజీవులు, ముఖ్యంగా వాన పాములు, పంటలకు మేలు చేసే రకరకాల జీవులు చనిపోతాయి, ప్రకృతి సమతుల్యత దెబ్బతింటుంది.
- విపరీతమైన పొగ వ్యాపించడంతో రైతులు అనారోగ్యాలకు గురయ్యే అవకాశాలు ఉన్నాయి. సరైన జాగ్రత్తలు పాటించకపోతే పొలంలో ఉన్న విద్యుత్ వైర్లు, వ్యవసాయ పరికరాలు కాలిపోయే అవకాశం ఉంది.

రైతులకు అవగాహన కల్పిస్తున్నాం



వరికొయ్యగా మిగిలిన కొయ్యలకు కాల్చవద్దని రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. కొయ్యలు కాలిస్తే జరిగే అనర్థాల గురించి రైతులకు వివరిస్తున్నాం. కొయ్యకాళ్లను కలియదున్నడం వల్ల కలిగే లాభాలు చెబుతున్నాం. కొంతమంది రైతులు తమ సూచనలను పట్టించుకోకుండా, కొయ్యకాళ్లకు నిప్పు పెడుతూ, తనతో పాటు, ప్రకృతిని, భవిష్యత్ తరాలకు నష్టం చేస్తున్నాడు.

– రాజశేఖర్‌గౌడ్, ఏఓ

కలియదున్నడం వల్ల కలిగే లాభాలు

- నేల సారవంతమవడంతో పాటు, దిగుబడులు పెరిగే అవకాశాలు ఉన్నాయి.
- దుక్కిదున్నే సమయంలో సింగిల్ సూపర్ పాస్పేట్ చల్లితే, నేలలో ఉన్న అవశేషాలు రెండు వారాల్లో మురిగి పోషకాలుగా అందుబాటులోకి వస్తాయి. దాంతో డీఏపీ వాడకం 50 శాతం తగ్గుతుంది.
- కొయ్యకాళ్లను మురగబెట్టి కలియ దున్నడం వల్ల, 60 శాతం వరకు ఎరువుల వినియోగం తగ్గుతుంది. సేంద్రియ కర్బన శాతం పెరిగి, ఐదు శాతం వరకు అధిక దిగుబడులు సాధించవచ్చు.
- మొక్కలకు 2 శాతం నత్రజని, 4 శాతం పాస్పరస్ అదనంగా అందిస్తుంది.
- జింక్, మాంగనీస్, ఐరన్, కాల్షియం లాంటి సూక్ష్మదాతువులు నేలలో ఉండటంతో పంట సాగుకు కావాల్సిన పోషకాలు అందుతాయి. పైగా నేలలో కరగని మూలకాలు పంటకు అనుకూలంగా మారుస్తాయి.

విద్యార్థుల సంఖ్య పెంచాలి



శివ్వంపేట(నర్సాపూర్): సూచనలు చేస్తున్న ఎంఈఓ బుచ్చనాయక్

శివ్వంపేట(నర్సాపూర్): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈఓ బుచ్చనాయక్ అన్నారు. మండల పరిధి చిన్నగొట్టిముక్ల పాఠశాలలో మంగళవారం ఎస్‌జీటీ ఉపాధ్యాయులకు వృత్యాంతర శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పలు అంశాల పై రిసోర్స్ పర్సన్లు అవగాహన కల్పించారు.

సద్వినియోగం చేసుకోవాలి

కౌడిపల్లి(నర్సాపూర్): కౌడిపల్లిలోని బాలికల ఉన్నత పాఠశాలలో మండల ఎస్‌జీటీ ఉపాధ్యాయులకు ఐదు రోజుల శిక్షణ తరగతులను మంగళవారం ఎంఈఓ బాలరాజు ప్రారంభించారు. కార్యక్రమంలో రిసోర్స్‌పర్సన్‌లు స్రవంతి, రమేశ్, మల్లేశం, నవాజొద్దిన్, మహిపాల్, మహేశ్, ఏశేందర్‌రెడ్డి, గోవింద్, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం ఓం ప్రకాశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో నడపాలి

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల పరిధిలోని చిట్కుల్‌లో గల కేజీబీవీలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు వృత్యాంతర శిక్షణ ప్రారంభమైందని ఎంఈఓ విఠల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణతో ఉపాధ్యాయులు బోధనా నైపుణ్యాలను మెరుగుపరుచుకోవచ్చన్నారు.

విద్యార్థులపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి

తూప్రాన్: విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎంఈఓ సత్యనారాయణ అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు ఐదు రోజుల శిక్షణ తరగతులను ప్రారంభించి మాట్లాడారు.

చిన్నశంకరంపేట మండలంలో..

చిన్నశంకరంపేట(మెదక్): మెరుగైన బోధన కోసమే ఉపాధ్యాయులకు శిక్షణ అందిస్తున్నట్లు ఎంఈఓ పుష్పవేణి తెలిపారు. మండల మోడల్‌స్కూల్‌లో మంగళవారం శిక్షణను ప్రారంభించి మాట్లాడారు.ఆర్‌పీలు, పీఎస్ హెచ్ఎంలు పాల్గొన్నారు.

నార్సింగి మండలంలో...

మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాలలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, హెచ్ఎంలకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని ఎంఈఓ గంగాబాయి ప్రారంభించి మాట్లాడారు.

చేగుంటలో ఉపాధ్యాయులకు శిక్షణ

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన ఉపాధ్యాయుల శిక్షణకు ఎంఈఓ నీరజా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌లు కిషన్,మల్లికార్జున్, రాజశేఖర్ పాల్గొన్నారు.

శిక్షణతో మెరుగైన బోధన

మనోహరాబాద్(తూప్రాన్): విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు పెంచేందుకు ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చామని ఎంఈఓ మల్లేశం అన్నారు. మంగళవారం ఉపాధ్యాయుల శిక్షణను మనోహరాబాద్ ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు.

శిక్షణను సద్వినియోగం చేసుకోండి

టేక్మాల్ (మెదక్): టేక్మాల్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల శిక్షణా తరగతులను మంగళవారం ఎంఈఓ సుజాత ప్రారంభించారు. సీఆర్‌పీలు, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలి

సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన



రామాయపల్లిలో నిరసన తెలుపుతున్న కార్మికులు

మనోహరాబాద్(తూప్రాన్): కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బాలేష్ అన్నారు. మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో మండలంలోని రామాయపల్లి ఇండూస్ మేడికేర్ పరిశ్రమ వద్ద ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతోందని విమర్శించారు. కార్పొరేట్‌లకు కొమ్ముకాస్తున్నారని మండిపడ్డారు. కార్మిక చట్టాలను కాపాడుకోవడానికి పోరాటాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, శేఖర్, విక్రమ్, శ్రీను, గోవింద్, సుధాకర్, రమేష్, గురుమూర్తి, శ్రీనివాస్, అప్పారావు, శంకర్ పాల్గొన్నారు.

ఉపాధి పనులు వేగవంతం చేయాలి



ఉపాధి పనులను పరిశీలిస్తున్న పీఓ రాజ్‌కుమార్

చిన్నశంకరంపేట(మెదక్): గ్రామాలలో ఉపాధి హామీ పథకం పనులను వేగవంతం చేయాలని ఏపీఓ రాజ్‌కుమార్ తెలిపారు. మంగళవారం మండలంలోని గవ్వలపల్లిలో నిర్వహిస్తున్న ఫిష్‌పండ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాలలో అడిగిన వారందరికీ పని కల్పిస్తామన్నారు. పని ప్రదేశంలో ఉపాధి కూలీలకు తాగునీరు, నీడ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. అవసరమైన చోట్ల ఓఆర్ఎస్ ప్యాకెట్లు కూడా అందుబాటులో ఉంచుకోవాలని ఫీల్డ్ అసిస్టెంట్‌ను సూచించారు.

పదవుల కోసం దరఖాస్తులు



సుహాసినిరెడ్డికి దరఖాస్తు అందజేస్తున్న నాయకులు

కౌడిపల్లి(నర్సాపూర్): కాంగ్రెస్‌పార్టీ సంస్థాగత పదవుల కోసం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ సుహాసినిరెడ్డికి పలువురు ఉత్సాహవంతులు దరఖాస్తు చేసుకున్నారు. మంగళవారం కౌడిపల్లిలోని సుహాసినిరెడ్డి ఇంటివద్ద బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోసం కౌడిపల్లికి చెందిన చంద్రం కృష్ణాగౌడ్, పార్టీ మండల అధ్యక్ష పదవికోసం మాటూరి శాఖయ్య దరఖాస్తు చేసుకున్నారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గోవర్ధన్‌రెడ్డి, సొసైటీ వైస్‌చైర్మన్ చిన్నంరెడ్డి, చిలప్‌చెడ్ మాజీ జెడ్పీటీసీ శేషసాయిరెడ్డి, రాయిలాపూర్ మాజీసర్పంచ్ శేఖులు, నాయకులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

సామర్థ్యాల సాధనకు శిక్షణ

పాపన్నపేట(మెదక్): విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు పెంచేందుకు ఉపాధ్యాయులకు వేసవి శిక్షణ ఇస్తున్నట్లు ఎంఈఓ ప్రతాప్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఎస్జీటీలకు 5 రోజుల పాటు ఇచ్చే శిక్షణను ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శిక్షణతో బోధన మెరుగుపర్చుకోవచ్చని, విద్యాప్రమాణాలు పెంచవచ్చని సూచించారు. కార్యక్రమంలో ఆర్పీలు రవీందర్‌రెడ్డి, ఆనందం, వినీత, లక్ష్మి, లలిత, స్వామి, రాజు, సతీష్, సిద్దయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శిక్షణతో ప్రయోజనం

నర్సాపూర్: ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ తారాసింగ్ సూచించారు. మంగళవారం నర్సాపూర్‌లోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మండలస్థాయి శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. మార్గదర్శకాలు తెలుసుకుని మంచి విద్యాబోధన చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలన్నారు. శిక్షణ తరగతుల్లో ఆర్‌పీలు శ్రీనివాస్, సంతోష్‌కుమార్, సత్యనారాయణ, శివకుమార్, అప్పలనాయుడు, సునీత, కళారాములు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

రేగోడ్(మెదక్): ఎంఆర్‌సీ కార్యాలయంలో ఐదు రోజుల పాటు నిర్వహించే శిక్షణ పట్ల నిర్లక్ష్యం వహించే ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎంఈఓ గురునాథ్ హెచ్చరించారు. ఎంఆర్‌సీ కార్యాలయంలో మంగళవారం శిక్షణను ఎంఈఓ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు అందరూ శిక్షణకు విధిగా హాజరు కావాలన్నారు. సమయపాలన పాటించి రిసోర్స్ పర్సన్‌లు చెప్పే ప్రతీ అంశాన్ని అవగాహన చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బండ్ల ఊరేగింపులో పద్మారెడ్డి

హవేళిఘణాపూర్(మెదక్): మెదక్ మండలం మక్తభూపతిపూర్‌లో మంగళవారం నిర్వహించిన నల్ల పోచమ్మ జాతర ఉత్సవాలకు మాజీ ఎమ్మెల్యే పద్మారెడ్డి పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో అంజాగౌడ్, సత్తాగౌడ్, ఘట్టయ్య, నాయకులు, ఇక్బాల్, తదితరులు పాల్గొన్నారు.

పుచ్చలపల్లికి ఘన నివాళి



చేగుంట(తూప్రాన్): మండల కేంద్రమైన చేగుంటలో సీపీఎం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించారు. పుచ్చలపల్లి ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మినర్సయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీను, లక్ష్మి, సత్యనారాయణ, దశరథం, సత్యం, సాదుల్లా, కొండమ్మ పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

టేక్మాల్(మెదక్): టేక్మాల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను తహసీల్దార్ తులసీరామ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నిమ్మ రమేశ్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీ కో ఆప్షన్ యూసుఫ్, జిల్లా ఆర్టీఏ సభ్యులు మల్లారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ, పార్టీ సీనియర్ నాయకులు సుబేదార్ మాన్‌కిషన్, విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీధర్‌చారి తదితరులు పాల్గొన్నారు.

32 మందికి కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రోహిత్

నిజాంపేట(మెదక్): స్థానిక రైతు వేదికలో 32 మందికి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంగళవారం ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో నిజాంపేట మండల అధ్యక్షుడు వెంకట్‌గౌడ్, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో రాజిరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ రమ్యశ్రీ, ఆర్ఐ ప్రీతి తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడితే చర్యలు

నర్సాపూర్: నిషేధించిన ప్లాస్టిక్ కవర్లు వాడితే చర్యలు తీసుకుంటామని మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహేష్ హెచ్చరించారు. మంగళవారం పట్టణంలోని పలు దుకాణాలను తనిఖీ చేసి నిషేధిత ప్లాస్టిక్ కవర్లు గుర్తించి పలు జరిమానా విధించి, నోటీసులు అందజేశారు. ఇదిలాఉండగా పట్టణంలోని పలు వార్డుల ప్రజలకు తడి, పొడి చెత్తపై మున్సిపల్ సిబ్బంది అవగాహన కల్పించారు. అలాగే చెత్తను వేరు చేసి ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహేష్, పర్యావరణ ఇంజనీర్ శ్రీకాంత్, వార్డు ఆఫీసర్లు, సిబ్బంది ఉదయ్‌కుమార్, మురళీ పాల్గొన్నారు.

వసతుల కల్పనకు చర్యలు



సమావేశంలో మాట్లాడుతున్న డీఎల్‌పీఓ

సాక్షి ఎఫెక్ట్..

శివ్వంపేట(నర్సాపూర్): వారాంతపు సంతల్లో నెలకొన్న సమస్యల గురించి సాక్షి దినపత్రికలో మంగళవారం ‘వసూళ్లు సరే.. వసతులేవి?’ కథనం ప్రచురితమైంది. మంగళవారం డీఎల్‌పీఓ సాయిబాబా శివ్వంపేటలోని మార్కెట్‌ని పరిశీలించి మండల అధికారులతో సమావేశం నిర్వహించారు. నీటి వసతి తోపాటు, టాయిలెట్స్ , మురుగు కాల్వల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. శివ్వంపేట మార్కెట్‌లోని మాంసం దుకాణ దారులతో మాట్లాడి తైబజార్ చెల్లించాలని, పరిశుభ్రత కూడా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ తిరుపతిరెడ్డి, కార్యదర్శి రమాదేవి, సిబ్బంది ఉన్నారు.

కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలి

వెల్దుర్తి(తూప్రాన్): కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని సీపీఎం మండల కార్యదర్శి గౌరి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన వెల్దుర్తిలో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రం ప్రభుత్వం కార్మికుల శ్రమ దోపిడీ చేసే విధంగా చట్టాలను మార్పు చేసిందని విమర్శించారు. నూతనంగా తెచ్చిన లేబర్ కోడ్‌ను వెంటనే రద్దు చేయాలని, తాత్కాలిక ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.

పొలాలకు వెళ్లే దారిని మూసేశారు

తహసీల్దార్‌కు కార్నల్‌పల్లి గ్రామస్తుల ఫిర్యాదు



వినతి పత్రం అందిస్తున్న కర్నాల్‌పల్లి రైతులు

చేగుంట(తూప్రాన్): వ్యవసాయ పొలాలకు వెళ్లే దారిని మూసేసి ప్రైవేట్ ఫంక్షన్‌హాల్ నిర్మాణం చేపట్టినట్లు కార్నల్‌పల్లి గ్రామస్తులు తహసీల్దార్ శ్రీకాంత్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. గ్రామ శివారులోని గొందివారి కుంట అలుగు నీరు పారే ప్రాంతం నుంచి వ్యవసాయ పొలాలకు దారి ఉందని తెలిపారు. ప్రైవేటు ఫంక్షన్‌హాల్ నిర్మాణం చేపట్టిన వ్యక్తులు దారిని ఆక్రమించి ప్రహరీ నిర్మిస్తూ దారి లేకుండా చేస్తున్నారని వివరించారు. సర్వే చేయించి రైతులు పొలాలకు వెళ్లడానికి దారి ఇప్పించాలని రైతులు కోరారు. వినతిపత్రం అందించిన వారిలో రైతులు ఎల్లారెడ్డి, రాజు, శేకులు, శ్రీను, మహిపాల్, సత్తిరెడ్డి, వినేష్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

చివరి గింజ వరకూ కొనుగోలు చేస్తాం

పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకట్రామిరెడ్డి

శివ్వంపేట(నర్సాపూర్): కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకట్రామిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పలు కొనుగోలు కేంద్రాలను సందర్శించి మాట్లాడారు. గతంలో కంటే ఈసారి మండలంలో కొనుగోలు కేంద్రాలను పెంచి అధిక శాతం ధాన్యం సేకరించామన్నారు. హమాలీల కొరత మూలంగా తూకం వేసి తరలించడంలో ఇబ్బందులు వస్తున్నాయన్నారు. మండలంలోని రైస్‌మిల్స్‌కు ఇక్కడి ధాన్యం పూర్తయ్యే వరకు ఇతర మండలాల ధాన్యం కేటాయించకూడదని సివిల్ సప్లయ్ డీఎంకు విన్నవించినట్లు చెప్పారు. ధాన్యం విషయంలో ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న విమర్శలను ఖండించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, సీఈఓ మధు, రైతులు బలవంతరెడ్డి, సత్తయ్య,వెంకటేష్ పాల్గొన్నారు.

ఘనంగా రేణుక ఎల్లమ్మ కల్యాణం



పద్మారెడ్డిని సన్మానిస్తున్న గౌడ సంఘం సభ్యులు

నిజాంపేట(మెదక్): మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో మంగళవారం నిర్వహించిన రేణుక ఎల్లమ్మ కల్యాణానికి మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా ఇన్‌చార్జి కంటారెడ్డి తిరుపతి రెడ్డి హాజరయ్యారు. వారిని గౌడ సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం వారు రేణుక ఎల్లమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్లు అందె కొండల్‌రెడ్డి, బాపురెడ్డి, మాజీ సర్పంచ్‌లు గోపరి నరసింహులు, అరుణ్ కుమార్, మాజీ ఎంపీటీసీలు చింతల స్వామి, పున్న వెంకటస్వామి, బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేణుకమాత ఉత్సవాలలో పద్మారెడ్డి

చిన్నశంకరంపేట(మెదక్): చిన్నశంకరంపేట మండలంలోని అంబాజిపేట గ్రామంలో రేణుకమాత ఆలయ ఉత్సవాలలో మాజీ ఎమ్మెల్యే పద్మారెడ్డి పాల్గొన్నారు. మంగళవారం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం సభ్యులు ఆమెను సత్కరించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు చంద్రాగౌడ్, మల్లేశంగౌడ్, నవీన్‌గౌడ్, రాజుగౌడ్, నారాగౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు, లక్ష్మారెడ్డి, ప్రభాకర్, యాదగిరి ఉన్నారు.

కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే

చిన్నశంకరంపేట(మెదక్):చిన్నశంకరంపేట మండలంలోని అంబాజీపేట గ్రామంలో శ్రీరేణుకమాత ఎల్లమ్మ కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రోహిత్ పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సాన సత్యనారాయణ, రాజిరెడ్డి, రమేశ్‌గౌడ్, మోహన్,శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

చేగుంట(తూప్రాన్): రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఎస్ఐ చైతన్యకుమార్‌రెడ్డి కథనం మేరకు.. 18న రాత్రి రెడ్డిపల్లి కాలనీ శివారులోని అక్షిత దాబా సమీపంలో 44వ జాతీయ రహదారిపై గుర్తు తెలియని వ్యక్తి రోడ్డు దాటుతున్నాడు. ఈ క్రమంలో నిజామాబాద్ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు ఢీకొట్టింది. తీవ్ర గాయాలైన ఆ వ్యక్తిని గాంధీ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. మృతుడి వివరాలు తెలిస్తే చేగుంట పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని ఎస్ఐ కోరారు.

పని చేసేవారికే పదవులు

మత్స్యశాఖ కార్పొరేషన్ చైర్మన్ సాయికుమార్



మాట్లాడుతున్న సాయికుమార్

చిలప్‌చెడ్(నర్సాపూర్): రాజ్యాంగాన్ని రక్షించేది కాంగ్రెస్ పార్టీయేనని మత్స్యశాఖ కార్పొరేషన్ చైర్మన్ సాయికుమార్, పీసీసీ పరిశీలకుడు వరప్రసాద్ అన్నారు. మంగళవారం వారు చిలప్‌చెడ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల, గ్రామ కాంగ్రెస్ కమిటీల నియమాకం గురించి, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ త్వరలోనే కమిటీల నియమాకం జరుగుతుందన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికే పదవులు వస్తాయన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటేలా కృషి చేయాలన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ మాయమాటలతో ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అంజనేయులుగౌడ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుహాసినిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ శేషసాయిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నారాయణరెడ్డి, ఉపాధ్యక్షుడు పండరి, సీనియర్ నాయకుడు విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.